


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం 27 నవంబర్ 2024 | 6 పేజీలు




# నిర్దిష్ట సమయంలో ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి

- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సన్నాలకు బోనస్ అందిస్తున్నందున దొడ్డు ధాన్యం అందులో కల్వకుండా జాగ్రత్తలు పాటించాలి
- సకాలంలో బియ్యం సరఫరా చేయని మిల్లర్లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి
- ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల వ్యవధిలో రైతులకు చెల్లింపులు
- ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం



**సూర్య కామారెడ్డి బ్యూరో**

ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ సంబంధించి నిర్దిష్ట సమయంలో ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం (మిగతా 2లో)






# పలు అభివృద్ధి కార్యక్రమాల భూమి పూజకు హాజరైన పోచారం

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాల భూమిపూజకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు ముఖ్య అతిధులుగా హాజరైనారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం వర్ని మార్కెట్ కమిటీ సీసీ రోడ్డు నుండి ఎడిప్పల్ తాండ వరకు కోటి రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసారు. అలాగే వర్ని చౌరస్తా వద్ద రైతులతో కలిసి వరి ధాన్యానికి బోనస్ రావడం వలన సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రుద్రూర్ మండలం అంబం గ్రామ పంచాయతీ లక్ష్మీపూర్ క్యాంపు నుండి అక్బర్ నగర్ వరకు కోటి రూపాయలతో మెటల్ రోడ్డు నిరామ్ణానికి, పోతంగల్ మండలం టాక్లి గ్రామం వద్ద టాక్లీ నుండి సాలంపాడ్ వరకు కోటి రూపాయలతో మెటల్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసారు. ఈ కార్యక్రమాల్లో పోచారం మాట్లాడుతూ., రాష్ట్ర ప్రభుత్వం (మిగతా 2లో)

# పట్టణంలో పర్యటించిన కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి పట్టణంలోని 43వ వార్డు పరిధిలోని టీచర్స్ కాలనిలో గత కొంత కాలంగావర్షాల కారణంగా కూలిపోయిన డ్రైనేజీ నీ పరిశీలించారు. ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలో పలు వార్డులలో వర్షాకాలంలో మురికి కాలువలు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని వెంటనే ప్రభుత్వంతో (మిగతా 2లో)



## ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్ళు, పాఠశాలల్లో

# భోజనం, అల్పాహారం కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**సూర్య, నిజామాబాద్ బ్యూరో**

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్ళు, పాఠశాలల్లో విద్యార్థులకు అందించే భోజనం, అల్పాహారం కలుషితం కాకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. భోజనం వండడానికి ముందే ప్రతీ రోజు క్రమం తప్పకుండా ఆహార పదార్థాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆయన స్పష్టం చేశారు. నాసిరకం, నాణ్యతా లేమితో కూడిన పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించకూడదని ఆదేశించారు. ధర్పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులు కోసం వండిన మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, వాటి కాలపరిమితిని తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా, భోజనం నాణ్య తపై ఉపాధ్యాయుల ను ఆరా తీశారు. సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు. నాసిరకమైన బియ్యం, ఇతర ఆహార పదార్థాలు, కూరగాయలు సరఫరా చేసినట్లైతే తహశీల్దార్‌కు



సమాచారం అందించాలని, వాటి స్థానంలో నాణ్యమైన సరుకులు కేటాయించేలా చర్యలు తీసుకుంటారని కలెక్టర్ సూచించారు. విద్యార్థిని, విద్యార్థులకు అందించే భోజనం విషయంలో నిర్లక్ష్యానికి వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఏ చిన్న ఫిర్యాదు వచ్చినా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ప్రతిరోజూ ఉపాధ్యాయులు వంతుల వారీగా ఆహార పదార్థాల నాణ్యతను తప్పనిసరి పరిశీలించా లని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నీటి వసతి, మరుగుదొడ్లు వంటి కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఎక్కడైనా సౌకర్యాల లేమి ఉన్నట్లయితే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా (మిగతా 2లో)

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని

# పరిశీలించిన జిల్లా కలెక్టర్



**సూర్య, కామారెడ్డి బ్యూరో**

కొనుగోలు చేసిన వరి పంటను కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని, ట్యాబ్ ఎంట్రీ త్వరగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం నిజాంసాగర్ మండలం వెల్గనూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రానికి (మిగతా 2లో)

# నిర్దిష్ట సమయంలో ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి

*(మొదటి పేజీ తరువాయి)*

ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024-25 కు సంబంధించి ధాన్యం కొనుగోలుపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆన్లైన్ ద్వారా రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణా రావు, కోమటిరెడ్డి వెంకట రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పాల్గొన్నారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ధాన్యం కొనుగోలు సంబంధించిన అంశాలను వివరిస్తూ ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ధాన్యం కొనుగోలులో పాటించాల్సిన నాణ్యత ప్రమాణాలు, సన్న రకం దాన్యం కొనుగోలుకు 500 రూపాయల బోనస్ తదితర అంశాలను వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రైతులు గతంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, అకాల వర్షాలు కురిస్తే రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని, నిర్దిష్ట సమయంలో ధాన్యం సేకరణ పూర్తి కావాలని, సేకరించిన వాటికి చెల్లింపులు పూర్తి చేయాలని తెలిపారు. గతంలో లేని విధంగా విధంగా ఈసారి సన్నాలకు బోనస్ చెల్లిస్తున్నామని, దొడ్డు బియ్యం వచ్చి సన్నాలలో కలిస్తే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని, మిల్లులకు పంపే సమయంలో ఏ రకం బియ్యం పంపిస్తున్నామో క్లారిటీ ఉండాలని, జిల్లా కలెక్టర్ లు ప్రత్యేకంగా దృష్టి పెట్టి అధికారులకు ఇన్చార్జి లుగా బాధ్యతలు అప్పగించి సజావుగా ధాన్యం కొనుగోలు జరపాలని సూచించారు. ధాన్యం సరైన సమయంలో ఇవ్వని మిల్లర్ల పై అవసరమైతే సివిల్ సప్లై యాక్ట్, ఎసెన్షియల్ కమోడిటీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యంలో తాలు, తేమ పేరుతో కోత విధించే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. దొడ్డు రకం బియ్యాన్ని సన్న రకంగా తారుమారు చేసే వారిపై, గతంలో తీసుకున్న ధాన్యం మిల్లింగ్ చేసి ఇవ్వకుండా, బ్యాంక్ గ్యారంటీ లు ఇవ్వని మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని, వారి పై స్పష్టత తో ముందుకెళ్లాలని కలెక్టర్ లకు సూచించారు. నవంబర్ 30వ తారీఖున మహబూబ్ నగర్ జిల్లాలో రైతు పండుగ చేసుకుంటున్నామని, ఈలోగా గరిష్టంగా ధాన్యాన్ని సేకరించి, బోనస్, చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. గన్ని బ్యాగుల సమస్య రాకుండా జాగ్రత్త పడాలని, ఇంచార్జి జిల్లా మంత్రులు తమకు కేటాయించిన ఉమ్మడి జిల్లాలో ధాన్యం సేకరణలో వచ్చే సమస్యలను ఉమ్మడి జిల్లాల ప్రత్యేక అధికారులు, కలెక్టర్ లతో సమన్వయం చేసుకొని ప్రతిరోజూ ఎప్పటి కప్పుడు రిపోర్ట్ లు తెప్పించుకొని పరిష్కరించాలని సూచించారు. సంక్షేమ హాస్టల్ లకు, రెసిడెన్షియల్ పాఠశాలలు, చౌక ధరల దుకాణాలకు సన్న రకం బియ్యం అందిస్తామని చెప్పడం జరిగిందని, అందుకు గాను 36 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం అవసరం ఉంటుందని, అందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ.., కొనుగోలు చేసిన ధాన్యం ట్యాబ్ ఎంట్రీలు త్వరగా చేయాలని, సన్న వడ్లు కొనుగోలు చేసిన రైతులకు రూ.500/- బోనస్ చెల్లింపులు జరిగేలా చూడాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, వి.విక్టర్, ఆర్డీఓ రంగనాథ్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాల భూమిపూజకు హాజరైన పోచారం

*(మొదటి పేజీ తరువాయి)*

నుండి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు కనీస మద్దతు ధర రూ 2320 కి తోడుగా క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వడం జరిగింది. దేశంలోనే రూ 500 బోనస్ ఏ రాష్ట్రంలో లేదు మన రాష్ట్రంలోనే ఉందని అన్నారు. కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, సివిల్ సప్లై అధికారుల సహాకారంతో రాష్ట్రంలోనే అత్యధికంగా వరి ధాన్యం కొనుగోలు చేసిన నియోజకవర్గం మన బాన్సువాడ నియోజకవర్గమని కొనియాడారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన నుండి నవంబర్ 03 నుండి నవంబర్ 23 వరకు నియోజకవర్గంలో 1 లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, ఈ లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యానికి బోనస్ సుమారు రూ 50 కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందని, కొంత మంది రైతులకు రాకపోవచ్చు కానీ అవి కూడా త్వరలోనే రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. యాసంగి పంటకు కూడా నిజాంసాగర్ లో నీళ్ళు ఉండడం వలన ఎటువంటి ఇబ్బంది ఉండదని అన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత పంచాయితీ రాజ్ విభాగంలో ఉన్నటువంటి రోడ్లకు బాన్సువాడ నియోజకవర్గానికి రూ 15 కోట్లు నిధులు కేటాయించారని, అందులో నుండే సీసీ రోడ్లు, మెటల్ రోడ్ల పనులకు భూమి పూజ చేసుకున్నామని అన్నారు. ఇంకా కొన్ని గ్రామాల్లో సొంత ఇల్లు లేని నిరుపేదలు ఉండచ్చని, వారి కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పేరుతో 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తామని అన్నారు. ఈ 5 లక్షల రూపాయలు ఇంటి ఆడబిడ్డ పేరుతో పూర్తిగా ఎటువంటి టాక్సులు లేకుండా లబ్ధిదారుల బ్యాంకు అకౌంటులోకి జమ చేయడం జరుగుతుందని, దళితులకు, గిరిజనులకు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో 6 లక్షల రూపాయలు మంజూరు అవుతాయని, అవి తిరిగి కట్టవలసిన అవసరం లేదని, అవి పూర్తిగా 100 శాతం సబ్సిడీ ఉంటుందని అన్నారు. అలాగే నాయకులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ఇంకా ఎంత మంది సొంత స్థలం ఉండి ఇండ్లు లేని వారు ఉంటే పేర్లు ఇవ్వాలని, వారికి త్వరలోనే ఇండ్ల మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహ, వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా, కోటగిరి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ గైక్వాడ్ హనుమంతరావు, వర్ని ,రుద్రూర్, కోటగిరి మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తిని అలవర్చుకోవాలి

**- అడిషనల్ కలెక్టర్ అంకిత్ - భారత రాజ్యాంగం చాలా గొప్పది : సీనియర్ సివిల్ న్యాయమూర్తి పద్మావతి**

**సూర్య, నిజామాబాద్ బ్యూరో**



యువత రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని అడిషనల్ కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు. మంగళవారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ దినోత్సవంలో అడిషనల్ కలెక్టర్ అంకిత్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ న్యాయమూర్తి పద్మావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించి భారత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన రాజ్యాంగం ప్రతీ పౌరుడికి హక్కులతో పాటు బాధ్యతలు రూపొందించిందన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రపంచంలోని అనేక దేశాల్లో పర్యటించి రూపొందించిన రాజ్యాంగంలో కులమతాలకు అతీతంగా ప్రజలకు సమాన హక్కులను కల్పించారన్నారు. రాజ్యాంగం ప్రకారం దేశంలోని ప్రతి పౌరుడికి కుల, మత, వర్గ, వర్ణ, ప్రాంత, లింగ భేదాలు లేకుండా సమాన హక్కులు కల్పించబడ్డాయని తెలిపారు. మనందరం సంతోషంగా జీవిస్తున్నామంటే అది రాజ్యాంగ చలవే అడిషనల్ కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. భారత రాజ్యాంగం చాలా గొప్పది: ప్రపంచంలోకెల్లా భారత రాజ్యాంగం చాలా గొప్పదని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ న్యాయమూర్తి పద్మావతి అన్నారు. అంబేద్కర్ నేతృత్వంలో ఆరుగురు సభ్యులు ఎంతో శ్రమించి 2సంవత్సరాల 11నెలల 18రోజులలో అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులకు భంగం వాటిల్లితే పౌరులు కోర్టుల ద్వారా న్యాయం పొందవచ్చన్నారు. అందరూ స్వేచ్ఛగా జీవించగలుతున్నారంటే అది రాజ్యాంగం కల్పించిన వరమన్నారు. అనంతరం జాతీయ దినోత్సవం వేడుకలలో నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస, పాటల పోటీల్లో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ముఖ్య అతిథిలు బహుమతులు ప్రధానం చేశారు. అంతకు ముందు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో ఒగ్గు కథ కళాకారులు రాజ్యాంగ గురించి బగ్గుకథ రూపంలో వివరించిండంతో చూపరులను ఎంతో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుంచి కంఠేశ్వర్ వరకు అక్కడినుంచి పాలిటెక్నిక్ కాలేజ్ వరకు సిబిసి, మేరా యువభారత్, ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీబీసీ ఎఫ్పిఓ బి.ధర్మానాయక్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ బి.నరేష్, తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ రవీంద్రారెడ్డి, జిల్లా యువజన అధికారి శైలి బెల్లాల్, ఆకాశవాణి ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మోహన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో పర్యటించిన కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

*(మొదటి పేజీ తరువాయి)*

మాట్లాడి మనమత్తుల కొరకు నిధులను సమకూర్చుస్తానని వెంటనే మరమ్మత్తు చేయిస్తానని ఆయన అన్నారు. కాలనీవాసులకు మాట ఇచ్చిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి త్వరలో కల్వర్టులు మురికి కాలువల నిర్మాణం ఆయన తెలిపారు. ఆయన వెంట స్థానిక మున్సిపల్ అధికారులు ఇంజనీరింగ్ అధికారులు ఇతర బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

*(మొదటి పేజీ తరువాయి)*

తీసుకువచ్చిన దొడ్డు ధాన్యం ను కాంటా చేసిన తర్వాత సంబంధిత రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని, అదే సమయంలో ట్యాబ్ ఎంట్రీ కూడా చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు మాట్లాడుతూ, రబీ సీజన్ లో జొన్న పంట సాగుచేస్తామని, నిజాంసాగర్ ప్రాజెక్టు నీరు గ్రామానికి దగ్గరగా ఉన్నప్పటికీ సాగు, త్రాగు నీటికి ఉపయోగంలో లేదని తెలిపారు. మిషన్ భగీరథ, బోరు బావుల్లోని నీరు తాగుతున్నామని తెలిపారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా వెల్లనూర్ గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లను కలెక్టర్ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్ , జిల్లా సహకార అధికారి రాం మోహన్, జిల్లా పౌరసరఫరాల అధికారి నరసింహారావు, తహసీల్దార్ భిక్షపతి, ఎంపీడీఓ గంగాధర్, పాక్స్ చైర్మన్ నరసింహా రెడ్డి, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్ళు పాఠశాలల్లో భోజనం, అల్పాహారం కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

*(మొదటి పేజీ తరువాయి)*

పనులు చేపట్టేందుకు వీలుగా వెంటనే ప్రతిపాదనలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

**ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన**

ధర్పల్లి మండలం రామడుగుప్రాజెక్టు గ్రామంలో ఐడీసీఎంఎస్, సహకార సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సదుపాయాలను గమనించి ధాన్యం సేకరణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రానికి రైతులు తరలించిన ధాన్యం నాణ్యతను, తేమ శాతాన్ని మాయిశ్చర్ మీటర్ ద్వారా పరిశీలించారు. కేంద్రం వద్ద ఏమైనా ఇబ్బందులపై రైతులను ప్రశ్నించగా ఎలాంటి సమస్యలు లేవని తెలిపారు. క్రమ పద్ధతిలో ధాన్యం కాంటా పెడుతున్నారని, వెంటదివెంట ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నారని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఇప్పటికే ధాన్యం విక్రయించిన రైతులకు కనీస మద్దతు ధరతో పాటు బోనస్ డబ్బులు కూడా ఖాతాలలో జమ అయ్యాయని తెలిపారు. సరిపడా గన్నీ బ్యాగులను సిద్ధంగా ఉంచుకోవాలని, హమాలీల కొరత, లారీల కొరత తలెత్తకుండా చూసుకోవాలని కేంద్రాల నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు. రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపుల కోసం ధాన్యం సేకరణ పూర్తయిన వెంటనే టాబ్ ఎంట్రీలు జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ స్థానిక అధికారులు ఉన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలి

**సూర్య- బిక్కనూర్**



విద్యార్థులకు మెను ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. మంగళవారం మండలంలోని జంగంపల్లి గ్రామ శివారులో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో మౌలిక వసతుల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిని రజిత, డిపిఓ శ్రీనివాస్, ఎంపీడీవో రాజు కిరణ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి గుడిసె బాబు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల జీవనోపాధి రక్షించాలి, ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణ ఆపాలి

## - వామపక్ష సంఘాల నాయకులు

**సూర్య, నిజామాబాద్ బ్యూరో**



కార్మిక, రైతు, ప్రజల జీవనోపాధిని రక్షించాలని, ప్రైవేటీకరణ ఆపాలని వామపక్ష ప్రజాసంఘాల జిల్లా నాయకుల డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుండి నిరసన సభ ధర్నా చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ, ఏఐటీయూసీ, రైతు కూలీ సంఘం, ఐఎఫ్ టియు ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. కార్మిక సంఘాల జిల్లా నాయకులు నూర్జహాన్, పి. రామకృష్ణ, వై. ఓమయ్య, వేల్పూర్ భూమయ్య, వరదయ్య లు మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారానికి వచ్చిన బిజెపి సంకీర్ణ ప్రభుత్వం కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని ఆరోపించారు. కార్పొరేట్ల ప్రయోజనం కోసం దేశ స్వాతంత్ర్యాన్ని స్వావలంబనను తాకట్టు పెడుతుందని, నిత్యం స్వదేశీ జపం చేస్తూ విదేశీ సంస్థలకు సాగిలపడుతుందని విమర్శించారు. దేశ జాతీయ వనరులు, సంపదను లూటీ చేస్తుందని, నయా ఉదారవాద సంస్కరణలను దూకుడుగా కొనసాగించడానికి 100 రోజుల లక్ష్యాన్ని నిర్దేశించుకుందని ఆరోపించారు. లేబర్ కోడ్లను నోటిఫై చేయడం, భారతీయ న్యాయ సంహిత-2023 (బిఎన్ఎస్) ను అమలు చేయడం, నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ ద్వారా కార్పొరేట్, పెట్టుబడిదారుల, బడా వ్యాపారస్తులు ఆర్థిక వెసులుబాట్లకు కల్పించే చర్యలను వేగవంతం చేసిందన్నారు. పరిపాలనలోకి వచ్చిన 20రోజుల్లోనే మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం దేశవ్యాప్తంగా 8మంది మైనారిటీ మతస్తుల మీద మూకదాడులకు దిగడం ద్వారా ఆర్ఎస్ఎస్, దాని హిందుత్వ మత శక్తులు తమ మత ఎ విద్వేష ఎజెండాను అమానుషంగా కొనసాగిస్తుందని విమర్శించారు. ఈ నేపథ్యంలో 10 జాతీయ కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కెఎం), వ్యవసాయ కార్మిక సంఘాలు ఐక్యంగా దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చాయని తెలిపారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని కార్పొరేట్ అనుకూల కేంద్ర బిజెపి ప్రభుత్వం బరితెగించి ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక పరిపాలన సాగిస్తుందని తెలిపారు. జాతీయ సహజ వనరులు, ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు తెగనమ్ముతోందన్నారు. డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్, ఇతర నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి ప్రజల నడ్డివిరిచిందన్నారు. 2016లో నరేంద్ర మోడీ పార్లమెంట్లో ఇచ్చిన కనీస మద్దతు ధర హామీ నేటికీ అమలు కాలేదని, రైతుల డిమాండ్ ప్రకారం (సి2 ం 50) పంటల పెట్టుబడి ఖర్చుకు అదనంగా 50శాతం కలిపి మద్దతు ధరలను పెంచడం లేదన్నారు. కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి, ఆహార ఉత్పత్తుల సబ్సిడీలకు భారీగా కోతలు విధించిందని, ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమాలపై ఉక్కుపాదం మోపుతుందని అన్నారు. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణలో భాగంగా సింగరేణి 61బ్లాకులను ప్రైవేట్ సంస్థలకు, వ్యక్తులకు కట్టబెట్టే ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు నర్సింగ్ రావు, కార్మిక సంఘాల నాయకులు బి. దేవరామ్, ఏం. ముత్యన్న, ఎన్ దాసు, శివకుమార్ కే. గంగాధర్, బి. మల్లేష్, రాజేశ్వర్, జి. కిషన్ కటారి రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన- మన ఊరి జాతర కార్యక్రమం ప్రారంభం

**సూర్య- బిక్కనూర్**



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన- విజయోత్సవాలు, మన ఊరి గ్రామ జాతర కార్యక్రమాన్ని మండలంలోని అంతంపల్లి గ్రామంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ శివారులో నూతనంగా నిర్మించనున్న పౌల్ట్రీ ఫారం కు భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేసిందని, గ్రామాలలో అభివృద్ధిని మరింత వేగవంతం చేసేందుకు పెద్దఎత్తున నిధులు కేటాయిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిని రజిత, ఎమ్మార్వో శివప్రసాద్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాపానోల్ల స్వామి, నాయకులు గాల్ రెడ్డి, నరసింహారెడ్డి, సుధాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్, అంకం రాజు, పంచాయతీ గ్రామపంచాయతీ కార్యదర్శి సుమలత అధికారులు, నాయకులు పాల్గొన్నారు

## విశ్వజ్యోతి గ్రామ సంఘం రెండవ సమావేశం

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలం కొండాపూర్ క్లస్టర్ పరిధిలో విశ్వజ్యోతి గ్రామ సంఘం మంగళవారం రెండవ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి తహసీల్దార్ అనిల్ కుమార్ హాజరయ్యారు. గ్రామస్థులు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలనే సూచనలు ఇచ్చారు.గర్భిణులు, బాలింతల అవసరాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పోషకాహారాన్ని అందించాల్సిన ఆవశ్యకతను వివరించారు.క్షీణ పోషణతో ఉన్న చిన్నారుల ఆరోగ్యం మెరుగుపరచేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.ప్రతి ఇంటికి మరుగు దొడ్డి ఉండేలా చొరవ చూపాలని సూచించారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలి అని తెలియజేశారు.సమావేశం గ్రామ అభివృద్ధి, ఆరోగ్యం, సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించే దిశగా సాగింది..

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం అంబేద్కర్ విగ్రహానికి పలువురు నివాళులు

**సూర్య ఆర్మూర్**



భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకు న్నారు. ఆర్మూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల విగ్రహా నికి పలువురు నాయకులు, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత దేశంలో రాజ్యాంగం ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని బట్టి పలువురు దళిత సంఘాల నాయకులు, వక్తలు మాట్లాడారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశంలోని ప్రతి పౌరు నికి ఓటు హక్కు కల్పించి ఆదర్శంగా నిలిచారని అన్నారు. కులాలు మతా లకు అనుగుణంగా రాజ్యాంగం రచించడం జరిగిందన్నారు. అంబేద్కర్ తన జ్ఞానాన్ని ధార బోసి రాజ్యాంగం రచించడం హర్షనీయమన్నారు. కానీ నేటి ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ల సంక్షేమం అభివృద్ధి పట్ల వివక్షత చూపుతుందని ఆరోపించారు. దళితులకు కేటాయించిన పథకాలు సౌకర్యా లను ప్రభుత్వం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్మూర్ మండలం లోని చేపూర్ లో గల క్షత్రియ పాఠశాలలో భారత రాజ్యాంగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల చైర్మన్ అల్జా పూర్ శ్రీనివాస్ విద్యార్థుల చేత ప్రమాణం చేయించారు. రాజ్యాంగానికి నిబద్ధులమై ఉంటామని చెప్పించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకొని ఐక్యంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు, బిజెపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## మల్లుపల్లిలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం


**సూర్య- బిక్కనూర్**



భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని, మంగళవారం మండలంలోని మల్లుపల్లి గ్రామ శివారులో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ బోరెడ్డి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని స్థానికులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గ్రామ శివారులో పెద్ద ఎత్తున మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు

## రాజంపేట మండలంలో సీఎంర్ఫ్ చెక్కుల పంపిణీ

**సూర్య రాజంపేట**



ఎల్లారెడ్డి శాసన సభ్యులు మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు, రాజంపేట మండలం అన్నారం తండా కు చెందిన లోకలాల్. రాజిరెడ్డికు సీఎంర్ఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రణీత్ రెడ్డి.యువజన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సుభాష్ నాయక్ గ్రామ అధ్యక్షుడు కిషన్గ్రామ యూత్ ఉపాధ్యక్షులు సర్దార్ నాయక్ రాజు భాస్కర్మండల సీనియర్ నాయకులు: శివయ్య, అనూప్, షమయ్య అవసరమైన కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించడంలో శాసన సభ్యుల దృష్టి.కార్యక్రమంలో నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావాన్ని తెలియజేశారు..

## హాస్టళ్లను తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారిణీ రత్నం

**సూర్య నాగిరెడ్డిపేట్**



మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంతో పాటు, తెలంగాణ ఆదర్శ కళాశాల వసతి గృహాన్ని, ఎస్సీ బాలుర హస్టల్ ను మండల ప్రత్యేక అధికారిణీ రత్నం స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ రావు, ఎంపీడీవో ప్రభాకర్ చారీ లతో కలిసి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. విద్యార్థినీల తరగతిగది సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు అందించే భోజనం మెనూ ను పరిశీలించారు. వసతి గృహాల్లోని విద్యార్థినీలతో మాట్లాడి విద్యార్థినీలకు కావలసిన మౌలిక సదుపాయాలైన మరుగుదొడ్ల సౌకర్యం, నీటి సదుపాయం , వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాల్లో ఉండే విద్యార్థినీలకు ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే వైద్య ఆరోగ్య సిబ్బందికి తెలియ



పరచి వైద్యం చేయించుకోవాలని సూచించారు. విద్యార్థులకు అందజేసే కూరగాయలు, బియ్యం తదితర వంట సామాగ్రిని వారు పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందజేయాలని వసతి గృహ వార్డెన్ లకు ఆదేశించారు. విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించి కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో గిర్దావర్ మహమ్మద్, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ గీత, ఆదర్శ పాఠశాల వసతి గృహ వార్డెన్ తదితరులున్నారు.

## 75వ భారత రాజ్యాంగ దినోత్సవంను నిర్వహించిన దళిత సంఘాల నాయకులు

**సూర్య.ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో శివాజీ పులే అంబేద్కర్ కార్యాలయంలో ఘనంగా 75వ రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం ను మంగళా వారం ఘనంగా నిర్వహించినట్లు దళిత సంఘాల నాయకులు తెలిపారు, కార్య క్రమం లో దళిత ఐక్యవేదిక కార్యాచరణ మహాసభ తెలంగాణా యువజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు టీయన్ రమేష్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కంతి పద్మారావు, దళిత ఐక్యవేదిక కార్యా చరణ మహాసభ తెలంగాణా యువజన హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు జెగ్గా కృష్ణ, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం ఎల్లారెడ్డి డివిజన్ అధ్యక్షులు ప్రదీప్ కుమార్, పట్టణ అధ్యక్షులు రొడ్డా నరేష్, ఉపాధ్యక్షులు,బి.రాజు ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.శివానంధం , మాజీ మండల అధ్యక్షులు పర్వయ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలను తనిఖీ చేసిన రీజినల్ డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మోడల్ స్కూల్ ను రీజినల్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి డిప్యూటడైరెక్టర్ దుర్గాప్రసాద్, ఏంఓ రవి కుమార్లు మంగళవారం తనిఖీ చేశారు, పాఠశాలలోనీ రికార్డులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు అనంతరం హాస్టల్లో వసతులును పరిశీలించారు విద్యార్థినిలతో మాట్లాడారు, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గాంధీ, వైస్ ప్రిన్సిపల్ జహంగీర్, ఉపాధ్యాయులతో పాటు తదితరులు ఉన్నారు

# తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు ఆలస్యానికి రేవంత్ రెడ్డే కారణం

## - మరో యుద్ధానికి మాదిగ జాతిని సిద్ధం చేస్తాం - కామారెడ్డి జిల్లా పర్యవేక్షకులు సామ్యేల్ మాదిగ.

**సూర్య కామారెడ్డి**



ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసే హక్కు అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని గత ఆగష్టు 1 న భారత అత్యున్నత న్యాయస్థానం గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఇప్పటి వరకు తెలంగాణలో అమలు కాక పోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే కారణం మంథని సామ్యూల్ మాదిగ అన్నారు.కామారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్పీ ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం జరిగిందిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయడంలో తెలంగాణను దేశంలో మొట్టమొదటి స్థానం లో నిలబెడితానని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన వెంటనే నిండు శాసనసభలో ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు అమలు చేయకుండా కమిటీ లు, కమీషన్ ల పేరుతో కాలయాపన చేస్తున్నాడని తెలియజేస్తున్నాం.మరోవైపు మాదిగలు ముప్పై ఏండ్లుగా ఎన్నో ఉద్యమాలు, త్యాగాలు చేసి వర్గీకరణ సాధించుకున్న తర్వాత కూడా రాష్ట్రంలో అమలు చేయకుండా 1162 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి మాదిగ జాతికి తీరని ద్రోహం చేసిన మొదటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని గుర్తు చేస్తున్నాం.ఎలాంటి మాటలు చెప్పకుండా ఆచరణలో చిత్తశుద్ధి ప్రదర్శించి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు లోకి తీసుకు వచ్చిన మొదటి రాష్ట్రం గా హర్యానా ను నిలబెట్టిన ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ నిబద్ధత కలిగిన నాయకుడు అని ఆయన కు మాదిగ జాతి పక్షాన కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలుపుతున్నాం.ఇకనైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని, వర్గీకరణ అమలు అయ్యేంతవరకు ఉద్యోగ నియామకాలు నిలిపి వేయాలని గుర్తు చేస్తున్నాం.ఇంకా కాలయాపన చేస్తూ రేవంత్ రెడ్డి మోసాల చరిత్ర తిరగరాయాలనుకుంటే.... మాదిగల ది త్యాగాల చరిత్ర అనే విషయం మర్చిపోవద్దని గుర్తు చేస్తున్నాం. ఈసమావేశానికి జాతీయ నాయకులు మంథని సామ్యేల్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరు కాగా సీనియర్ నాయకులు బట్ట వెంకటరాములు మాదిగ,కంతి పద్మారావు మాదిగ,సట్టిగారి లక్ష్మి మాదిగ, బాలరాజు మాదిగ, లావణ్య మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

## గ్రావెల్ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య ఎడపల్లి**



ఎడపల్లి మండలం బాపునగర్,ఎమ్మెస్సీ ఫారం గ్రామాలలో గ్రావెల్ రోడ్డు పనులు మంగళవారం ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి మండల నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా రూ 10 లక్షల తో రైతులకు ఇబ్బంది కలగకుండా తానాకాలన్,ధర్మారం, జైతాపూర్ ఎంఎస్సీ ఫారం, బాపునగర్ గ్రామాలలో గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్టు తెలిపారు.అనంతరం రైతులతో మాట్లాడుతూ చెరుకు సాగుతో కర్మాగారం ప్రారంభించుకొని, రైతులకు మేలు జరిగి చెరుకు సాగుతో, దిగుబడితో ఆదాయంతో పాటు యువతకు ఉపాధి కల్పన లభిస్తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు పులి శ్రీనివాస్ రావు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు బిల్లా రామ్మోహన్, ఎస్సి జిల్లా అధ్యక్షులు ఇరటి లింగం,ఎల్లయ్య యాదవ్ ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు వ్యాపార,పారిశ్రామిక వేత్తలుగా ఎదిగి ఆర్థికంగా బలోపేతం కావాలి

**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య, లింగంపేట్**



ఇంద్ర క్రాంతి పథకం బలోపేతానికి మహిళల కృషి ఎంతో ఉందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మహిళా సంఘాలను అభినందించారు. ఆయన మంగళవారం లింగంపేట్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉపాధిహామీ పథకంలో అమలు చేస్తున్న ఇంకుడు గుంత పనులు పారతో మట్టి తీస్తూ ప్రారంభించారు.ప్రజాపాలన విజయోత్సవాలు, రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.అనంతరం మండల మహిళా సమైక్య భవనంలో ఏర్పాటు చేసిన మండల సమైక్య సమావేశానికి హాజరై మాట్లాడారు.మహిళా సంఘాలను మరింత బలోపేతం చేయడం కోసం మహిళలు కృషి చేయాలని తెలిపారు.మహిళలు వ్యాపార,పారిశ్రామిక వేత్తలుగా ఎదిగి ఆర్థికంగా బలోపేతం కావాలని ఆయన వారికి సూచించారు. ప్రస్తుతం అమలు జరుగుతున్న మహిళ శక్తి కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, డిఆర్డిఓ సురేందర్ లను మహిళా సంఘాలు పుష్పగుచ్చం అందజేసి శాలువలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి



సురేందర్,ఎంపీడీవో నరేష్, తహసీల్దార్ నరేందర్,ఎంపీఓ మలహరి, ఏటీఎం చామంతుల శ్రీనివాస్, వివిధ గ్రామాల అధ్యక్షులు సీసీలు, టీసి సంతోష్, ఉపాధి క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మంచి భోజనం అందించాలి

**- కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ వి. విక్టర్**

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



విద్యార్థులకు అందించే భోజనంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా మంచి భోజనం అందించాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ అన్నారు. మంగళవారం గాంధారి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ రోజు మధ్యాహ్నం విద్యార్థినులకు ఏర్పాటు చేసిన భోజనం ను ఆయన పరిశీలించారు. వంటలు తయారు చేసే సమయంలో శుభ్రత పాటించాలని, ప్రతీ వంటకంపై మూతలు తప్పనిసరిగా ఏర్పాటుచేయాలని తెలిపారు. విద్యార్థులు హ్యాండ్ వాష్ సరిగా చేస్తున్నారో లేదో పరిశీలించాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ దినోత్సవం

**సూర్య మోర్తాడ్**



భారత రాజ్యాంగం ప్రమాదంలో ఉన్నదని, భారత దేశ ప్రజలు అందరు కలసి కట్టుగా కాపాడుకోవలసిన పరిస్థితులు వచ్చాయని మండల దళిత సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం. రాజారాంఅన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో జ్యోతి భాపూలె విగ్రహం వద్ద భారత రాజ్యాంగం పుస్తకం చేత పట్టి ప్రస్తుత పరిస్థితుల పై రాజారాం మంగళవారం ప్రకటన విడుదల చేశారు. అందులో పేర్కొన్న వివరాలు ఈ విదంగా ఉన్నాయి. నేటికీ భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 సంవత్సరాలు అవుతుందన్నారు. భారత రాజ్యాంగం రాయడానికి ఏడుగురు సభ్యులను భారత దేశము నియమించిందని తెలిపారు. ఇందుకు గాను అంబేద్కర్ ను నిర్మాత గా ఎన్నుకోవడం జరిగిందన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కు నివాళులు అర్పించేందుకు నవంబర్ 26 ను రాజ్యాంగ దినోత్సవంగా నిర్వహించడం ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమం లో జంబావ చమర్, మామిడి గంగాధర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**సూర్య రెంజల్**



మండలంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట విద్యార్థులతో కలిసి భారత రాజ్యాంగ 75వ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థుల చేత ప్రతిజ్ఞను చేపట్టారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి నేటికీ 75 సంవత్సరాలు పూర్తి అయిందని, భారత ప్రధాని మోదీ 2015 నవంబర్ 26న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాజ్యాంగ దినోత్సవం గా జరుపుకోవాలని ప్రకటించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ ఇవ్వాలని జీపీ ఆఫీస్ వద్ద ధర్నా

**సూర్య, బోధన్**



నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆఫీస్ వద్ద ధర్నా చేసి గ్రామపంచాయతీ కారోబార్‌కి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ షాల గంగాధర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ఎమ్మెల్యే ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు నెలకు 6000 వితంతులకు వృద్ధులకు 4000 పెన్షన్ ఇవ్వాలి కేంద్ర ప్రభుత్వం 300 నెలకు ఇస్తుంది దాన్ని 3,000 కుంచాలు రెండో ప్రభుత్వాలు కలిపి ప్రతినెల పదివేల పెన్షన్ ఇవ్వాలి ఐదో తారీకు లోపు ఇవ్వాలని, అయిన వికలాంగులకు అంతోదయ కార్డులు కేటాయించాలి బస్పాసులు రైల్వే పాసులు ఇవ్వాలి కొత్తగా నరకాసు పెట్టిన వారందరికీ వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలి డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇంటి స్థలాలను ఇవ్వాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడు తున్న పథకాలలో ప్రతి వికలాంగుడికి ఐదు శాతం రిజర్వేషన్ పథకాలు అమలు చేయాలా తదితర సమస్యలు పరిష్కారం చేయాలో వీటికోసం డిసెంబర్ 9వ తేదీ చలో హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాలు జయప్రదం చేయాలని వికలాంగులకు వితంతువులకు వృద్ధులకు బీడీ కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏషాల గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నజీర్, జిల్లా నాయకులు పాండు గౌండ, గంగాధర్, ప్రకాష్ పటేల్, సాయమ్మ, లక్ష్మి, నాగమణి, పోషవ్వ, రాజవ్వ, షేక్ గౌస్, నాగనాథ్ పటేల్, నారాయణ, సాయిలు, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల బాలికల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డివిజన్ అడ్మినిస్ట్రేషన్ అధికారి

**సూర్య ఎల్లారెడ్డి.**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఉన్న గిరిజన బాలికల గురుకుల పాఠశాల ను డివిజన్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ప్రేమ్ కుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో వంటగది విద్యార్థినులకు అందిస్తున్న భోజనం ,పాఠశాల అవరణ , పాఠశాల రికార్డులను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సావిత్రితో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని పాఠశాలలో,తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రిన్సిపల్ సావిత్రికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రమీల పుష్ప , సవిత తదితరులు ఉన్నారు

## ఆకలి తీర్చు వాడు అన్నదాత... అన్నం పెట్టేవాడు ఆదర్శ రాయుడు.. ప్రజల అభిమానాన్ని చూరగొన్న వ్యక్తి రవి గౌడ్.

**సూర్య ఆర్మూర్.**



ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన రవి గౌడ్ గత 21 సంవత్సరాలుగా హనుమాన్ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నాడు. గత ఆరు నెలల నుండి మామిడిపల్లి గ్రామంలో గల హనుమాన్ దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం ప్రతి నాల్గవ శనివారం ఉదయం 10 గంటల నుండి సుమారు 500 మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నాడు. మందిరానికి వచ్చి పోయే ఎవరైనా భోజనం చేయవచ్చని పేర్కొంటున్నాడు. చిన్ననాటి నుండే అన్నదానం చేయడం అలవర్చుకున్నానని అనాథలు, అభాగ్యులు, నిరుపేదలు, భక్తులకు సేవలందించడం బాధ్యతగా అలవర్చుకున్నానని “సూర్య” తో చెప్పాడు. రవి గౌడ్ కాంట్రాక్టర్ గా జీవితాన్ని ప్రారంభించి రాజకీయ నాయకునిగా ఎదిగాడు. సహాయం కోసం ఎదురుచూసే వారికి అండగా నిలుస్తూ పలువురి మన్ననలు పొందుతున్నాడు. మామిడిపల్లి గ్రామ సర్పంచ్ గా ప్రజలందరికీ సుపరిచితుడు. గ్రామస్తులకు అనేక రకాలుగా ఎంతో సేవలు అందించిన పేరుంది. ప్రస్తుతం ఆర్మూర్ మున్సిపల్ 8వ వార్డ్ కౌన్సిలర్ భర్తగా కొనసాగుతున్నాడు.

## ఎల్ఓసి అందజేసిన బీజేపి నాయకులు

**సూర్య మాక్లూర్**



ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి సీఎంఆర్ఎఫ్ ద్వారా మాక్లూర్ మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన సాదుల్ల లత ధర్మపురి మెడ వెన్నుపూస సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారని చికిత్స నిమిత్తం ఎల్ఓసి ఇప్పించడం జరిగింది.ఎల్ఓసిని మండల బీజేపి అధ్యక్షుడు సురేశ్ నాయక్,జిల్లా కార్యదర్శి గంగోని సంతోష్ బాధిత కుటుంబానికి అందించారు.

# భారత రాజ్యాంగం ప్రపంచంలో అన్నింటి కన్నా ప్రాముఖ్యమైనది

## - కామారెడ్డి ఎమ్మెల్యే తాటిపల్లి వెంకటరమణారెడ్డి

**సూర్య కామారెడ్డి**

భారత రాజ్యాంగానికి ఆమోదం తెలిపి నేటికి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో రాజ్యాంగానికి మరియు రాజ్యాంగ నిర్మాత DR.BR అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం రాజ్యాంగ ప్రవేశిక చదివి ప్రమాణం చేయటం జరిగింది.ఈ సందర్భంగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలో అన్నింటి కన్నా ప్రాముఖ్యమైనదనీ 75ఏళ్ల గడిచినా ఇంకా పాలన ప్రజాస్వామ్య యుతంగా జరుగుతుంది అంటే రాజ్యాంగ గొప్పతనం అని అన్నారు. నేటి తరం ప్రతి



పౌరునికి రాజ్యాంగం గురించి పూర్తిగా అవగాహన ఉండాలనీ అన్నారు. రాజ్యాంగ నిర్మాణంలో ఎంతో మంది కృషి చేశారని అందరిలో అంబేద్కర్ పాత్ర గొప్పదనీ గుర్తు చేశారు.బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణా తార మాట్లాడుతూ రాజ్యాగాన్ని 80సార్లు సవరించి, 42 వ రాజ్యాంగ సవరణతో ప్రజాస్వామ్యాన్ని హరించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని గుర్తు చేశారు. ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు ఎమర్జెన్సీ నీ విధించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఓట్ల కోసం రాజ్యాంగాన్ని పట్టుకొని తిరగటం సిగ్గ చేటని అన్నారు. మోది హయంలో నే రాజ్యాంగానికి, అంబేద్కర్ గారికి పూర్తి గౌరవం దక్కిందనీ అన్ని రాజ్యాంగ సంస్థలు స్వతంత్రంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యాన్ని కాపడుతున్నాయని అన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు అరుణతార తో పాటు కామారెడ్డి నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జ్ కుంట లక్ష్మారెడ్డి ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు ఆకుల భరత్ ఉపాధ్యక్షులు విపుల్ జాయిన్ ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూమ్‌ల పనుల్లో నాణ్యత లోపించరాదు

### - ఆర్డీవో మన్నె ప్రభాకర్, తహసిల్ దార్ అల్లం మహేందర్ కుమార్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో నిరుపేదల కోసం ఏర్పాటు చేసిన డబుల్ బెడ్ రూమ్ లలో పనులు అర్థాంతరంగా ఆగిపోవడంతో లబ్దిదారులు ఎమ్మెల్యే మదన్ మోహన్ కు మొర పెట్టుకోగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పరిశీలించి ఇంకా జరగవలసిన పనుల కోసం 40 లక్షలు మంజూరు చేయడంతో మంజూరు చేసిన నిధులతో యుద్ధ ప్రతిపాదికన డబుల్ బెడ్ రూమ్ లలో సీసీ రోడ్లు మురికి కాలువలు, కరెంటు మిగిలి ఉన్న పనులను మంగళా వారం ఆర్డీఓ మన్నె ప్రభాకర్, తాసిల్దార్ అల్లం మహేందర్ కుమార్ , పరిశీలించారు, అనంతరం వారు మాట్లాడుతూ పనుల్లో నాణ్యత లోపించరాదని పనులు త్వరగా పూర్తి చేయాలని ,ఆర్డీఓ మన్నె ప్రభాకర్, తహసిల్దార్ అల్లం మహేందర్ కుమార్ కాంట్రాక్టర్ కు సూచించారు, ప్రత్యేకంగా డబుల్ బెడ్ రూమ్ లో పనులను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు, పనులు త్వరగా పూర్తి చేయాలని, సూచించారు, ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాలతో ఆర్డీవో మన్నె ప్రభాకర్ తహసిల్దార్ అల్లం మహేందర్ కుమార్ లు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు లబ్దిదారులకు అందజేయడంలో ఎలాంటి ఆలస్యం జరగకుండా చూడాలని కాంట్రాక్టర్‌కు తెలియచేశారు, పంచాయతీ రాజ్ డి ఈ గిరిధర్ తో పాటు ఆయా అధికారులు ఉన్నారు

## డ్రోన్ల వాడకంపై రైతులకు అవగాహన

**సూర్య నాగిరెడ్డి పేట్,**



నాగిరెడ్డి పేట్ మండలంలోని రైతు వేదికలో మంగళ వారం రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించి ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూని వర్సిటీ,ఎల్క్ట్రానిక్ వింగ్ నుండి శాస్త్రవే త్తలు గోపాల్ వర్మ,సుధీర్ రెడ్డి , ఎల్లారెడ్డి ఏడిఏ రత్నం పాల్గొని డ్రోన్ వాడకంపై రైతులకు అవగాహన కల్పించినట్టు ఏవో సాయికిరణ్ తెలిపారు. రానున్న యాసంగి పంటలపై,వ్యవసాయ రంగంలో డ్రోన్ల వాడకంపై ప్రత్యేక ప్రసారం ద్వారా రైతులకు వివరించడం జరిగిందన్నారు.రైతులు నూతన పద్ధతి ద్వారా వ్యవసాయ రంగంలో అధిక దిగుబడులు సాధించ వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు రత్నం,ఏవో సాయికిరణ్, ఏఎంసీ డైరెక్టర్ నాగేశ్వర్, ఏఈవోలు దివ్య, రవికుమార్, ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.

## వీధి కుక్క దాడి వ్యక్తికి తీవ్ర గాయాలు

**సూర్య ఎడపల్లి**



,ఎడపల్లి మండలం ఏఆర్పి క్యాంప్ గ్రామంలో ఓ వ్యక్తి కి వీధి కుక్క దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన ఘటన మంగళవారం చోటు చేసుకున్నది.గత 15 రోజుల క్రితం ఇదే గ్రామంలో ఓ మహిళపై విచక్షణ రహితంగా దాడి చేసిన ఘటన మరువకముందే వరుస కుక్కల దాడులతో ప్రజలు పెంబేలు ఎత్తుతున్నారు కుక్కల స్వైర విహారం వాటి వాటి నియంత్రణపై ఇప్పటికి సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రోడ్ల నిర్మాణానికి పనులు ప్రారంభం

**సూర్య రెంజల్**



మండలంలోని బాగేపల్లి రెంజల్ గ్రామాలలో ఉన్నటువంటి శివారు ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి గ్రామ ప్రత్యేకాధికారులు ఎంపీడీవో వెంకటేష్ జాదవ్, సూపరెంట్ శ్రీనివాస్ లు పనులను ప్రారంభించారు. మంగళవారం గ్రామాలలోని పంట పొలాలకు వెళ్లే రోడ్డు మార్గాలకు ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరైనటువంటి నిధులతో ఫార్మేషన్ రోడ్డు పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. బాగేపల్లి గ్రామా నికి 5 లక్షల రూపాయలు మంజూరయ్యాయని సూపరెంట్ శ్రీనివాస్ తెలి పారు. రెంజల్ గ్రామానికి రెండు లక్షల 80 వేల రూపాయలు మంజూర య్యాయని ప్రత్యేక అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచా యతీ కార్యదర్శులు రాజేంద్రావు, శ్రీకాంత్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, క్షేత్ర సహాయకులు గోపి, శోభన్, ఉపాధి హామీ కూలీలుపాల్గొన్నారు.

## మాట నిలుపుకొన్న మున్సిపల్ చైర్మన్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో గత పది రోజుల క్రితం ఏడవ వార్డు ప్రజలు మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ కు విన్నవించుకున్న విషయం పాఠకులకు విధితమే అందులో భాగంగా మంగళా వారం ఏడవ వార్డులో వున్న బోర్ కు నూతన మోటారు బిగించి వార్డు ప్రజలకు నీటి సమస్య ను పరిష్కరించినట్లు చైర్మన్ పద్మ శ్రీకాంత్ తెలిపారు.అలాగే మిగతా సమస్యల పై రజక, బెస్త,ముదిరాజ్ వీధుల్లో సీసీ రోడ్లు కూడా త్వరలోనే పూర్తి చేస్తామని 7 వార్డు ప్రజల కు హామీ ఇచ్చారు అందుకు వార్డ్ ప్రజలు మున్సిపల్ చెర్మెన్ పద్మ శ్రీకాంత్ ను అభినందించారు ఆయన వెంట మాజీ సర్పంచ్ నునుగొండ శ్రీ వాస్,కౌన్సిలర్ నీల కంఠం ,విద్య సాగర్, గాదె తిరుపతి, సంఘని పోచయ్య, సుభాష్ అప్ప వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు షామర్తి బలరాం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు తక్షణ సహాయం కింద తనవంతుగా పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బలరాం పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. పార్టీ ఆయన కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి రాజు, వి డి సి వైస్ ప్రెసిడెంట్ రమేష్ రెడ్డి, నాయకులు భూమిరెడ్డి, మోహన్ రెడ్డి, గడ్డం లింగం, చేపూరి అనిల్, చేపూరి సుమన్ అఖిలపక్ష నాయకులు ఉన్నారు

## వసతి గృహాలను తనిఖీ చేసిన అధికారులు

**సూర్య రెంజల్**



మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల వసతి గృహాన్ని, రికార్డులను రెంజల్ మండల అభివృద్ధి అధికారి వెంకటేష్ జాదవ్ పరిశీలించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్నటువంటి మధ్యాహ్న భోజనాన్ని మరియు రికార్డులను వసతి గృహానికి సంబంధించిన సామాగ్రి రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యత మైనటువంటి భోజనాన్ని అందించే విషయాలపై ప్రిన్సిపాల్ అర్షియా నజియా తో కలిసి, విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి భోజన విషయాలపై అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు అవసరమైన సౌకర్యాలపై ప్రిన్సిపాల్ తెలపడంతో, ఉన్నత అధికారులకు నివేదికను అందిస్తానన్నారు. వీరి వెంట సూపరెంట్ శ్రీనివాస్, హాస్టల్ వార్డెన్ అయేషా జమీల్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం

**సూర్య నాగిరెడ్డి పేట్**



నాగిరెడ్డి పేట్ మండలంలోని పెద్ద ఆత్మకూర్ గ్రామంలోని మజీద్ గల్లీలో ఎస్ డీ ఎఫ్ ద్వారా 4 లక్షల రూపాయ ల వ్యయంతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణం పనులను మంగళవారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావ్ ఎల్లారెడ్డి నియోజక వర్గ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని, అభివృద్ధి పనుల్లో భాగంగా గ్రామానికి 4 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు మంజూరైందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సుభాన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వసంత్ రెడ్డి, ఆబేద్ , పాషా, షాదుల్ బాబా , అబ్దుల్ నయ్యుం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమం

**సూర్య రాజంపేట**



రాజంపేట గ్రామపంచాయతీలో ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎంజీఈఎన్ఆర్ఎస్ ద్వారా నిర్మించిన కుమ్మరి అనసూయ కాటిల్ షెడ్ ను మండల ప్రత్యేక అధికారి అపర్ణ ప్రారంభించారు.మండల అభివృద్ధి అధికారి రఘురాం.ఐకేపీ ఏపీఎం సాయిలు పంచాయతీ సెక్రటరీజేపీ సీసీలు హార్టికల్చర్, ఫారం ఫండ్, భూమి అభివృద్ధి పనులు, నర్సరీ వంటి పనులు ప్రారంభించబడాయి. ఎంజీఈఎన్ఆర్ఈ్ ద్వారా ప్రజల జీవనోపాధి మెరుగుదల కోసం చర్యలు. గ్రామాల అభివృద్ధికి దోహదపడే పథకాలకు పురోగతి.ఈ కార్యక్రమం ద్వారా ప్రజాపాలనలో సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించడం, ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం చొరవ చూపుతుందని స్పష్టమైంది.

## ఆదర్శ పాఠశాలల తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్

**సూర్య ఆర్మూర్**



ఆర్మూర్ పట్టణంలోని ఆదర్శ పాఠశాలలు ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలను మున్సిపల్ కమిషనర్ రాజు మంగళ వారం తనిఖీ చేశారు. పెరిగిన మెనూ ప్రకారం విద్యార్థులకు అందిస్తున్నా రా లేదా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని సూచించారు అదేవిధంగా పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. పాఠశాలల్లోని వంటగది సామాగ్రి తదితర వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు వడ్డించే భోజనం పదార్థాలను పరిశీలన చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.

# మహోన్నతమైనది మన రాజ్యాంగం

## - డిగ్రీ కళాశాలప్రిన్సిపల్ డాక్టర్ విజయకుమార్

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కామారెడ్డి లో మంగళవారం రోజున రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. 2015 నుంచి ప్రతి సంవత్సరం రాజ్యాంగ దినోత్సవాన్ని 'సంవిధాన్ దివస్' గా జరుపుకోవడం అనువాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయ్ కుమార్ మాట్లాడుతూ మన రాజ్యాంగం మహోన్నతమైనదని భారతీయులమైన మనం దేశ పౌరులందరికీ రక్షణగా భారతదేశాన్ని సార్వభౌమ, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాన్ని నెలకొల్పే టందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విద్యార్థులందరూ రాజ్యాంగం పట్ల, ప్రజాస్వామ్యం పట్ల అవగాహన పెంపొందించుకోవాలని మనమందరం రాజ్యాంగాన్ని గౌరవిస్తూ ముందు తరాల వారికి ఆ ఫలాలని అంద్దామని కోరినారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ కే. కిష్టయ్య మాట్లాడుతూ న్యాయ, సాంఘిక, ఆర్థిక రాజకీయ, స్వేచ్ఛ, భావ ప్రకటన, నమ్మకం, విశ్వాసం గౌరవం, సమానత్వం అవకాశాలను పెంచుట, సౌభ్రాతృత్వం, జాతి ఐక్యత, సమగ్రతను పెంపొందించటే రాజ్యాంగ ఉద్దేశమని దీన్ని గౌరవించడం మనందరి కర్తవ్యం అని తెలిపారు. అనంతరం కళాశాల విద్యార్థులు అధ్యాపకులచే ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయకుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె కిష్టయ్య అధ్యాపకులు అధ్యాపకేతరులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగం ప్రపంచంలో అన్ని రాజ్యంగాల కన్నా ప్రాముఖ్యమైనది

- ప్రతి పౌరునికి రాజ్యాంగం గురించి పూర్తిగా అవగాహన ఉండాలి - రాజ్యంగ నిర్మాణంలో డా. అంబేద్కర్ పాత్ర గొప్పది
- కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి
- రాజ్యగాన్ని 80సార్లు సవరించి, 42 వ రాజ్యాంగ సవరణతో ప్రజాస్వామ్యాన్ని హరించిన చరిత్ర కాంగ్రెస్ ది
- ఎమర్జెన్సీ నీ విధించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఓట్ల కోసం రాజ్యాంగాన్ని పట్టుకొని తిరగటం సిగ్గు చేటు
- మోది హయంలో నే రాజ్యాంగానికి, అంబేద్కర్ గారికి పూర్తి గౌరవం దక్కింది - బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణా తార

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

భారత రాజ్యాంగానికి ఆమోదం తెలిపి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో రాజ్యాంగానికి బీరాజ్యాంగ నిర్మాత డా.అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం రాజ్యాంగ ప్రవేశిక చదివి ప్రమాణం చేయటం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ., భారత రాజ్యాంగం ప్రపంచంలో అన్నింటి కన్నా ప్రాముఖ్యమైనదనీ 75 ఏళ్లు గడిచినా ఇంకా పాలన ప్రజాస్వామ్య యుతంగా జరుగుతుంది అంటే రాజ్యాంగ గొప్పతనం అని అన్నారు. నేటి తరం ప్రతి పౌరునికి రాజ్యాంగం గురించి పూర్తిగా అవగాహన ఉండాలనీఅన్నారు. రాజ్యంగ నిర్మాణంలో ఎంతో మంది కృషి చేశాని అందరిలో డా.అంబేద్కర్ పాత్ర గొప్పదనీ గుర్తు చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణా తార మాట్లాడుతూ., రాజ్యగాన్ని 80సార్లు సవరించి, 42 వ రాజ్యాంగ సవరణతో ప్రజాస్వామ్యాన్ని హరించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని గుర్తు చేశారు. ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు ఎమర్జెన్సీ నీ విధించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఓట్ల కోసం రాజ్యాంగాన్ని పట్టుకొని తిరగటం సిగ్గు చేటని అన్నారు. మోది హయంలో నే రాజ్యాంగానికి, అంబేద్కర్కి పూర్తి గౌరవం దక్కిందనీ అన్ని రాజ్యాంగ సంస్థలు స్వతంత్రంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యాన్ని కాపడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, రవీందర్ రావు, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీకాంత్, కౌన్సిలర్ లు నరేందర్, శ్రీనివాస్, నాయకులు భరత్, సురేష్, ఈశ్వర్, వేణు, వెంకట్ రెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగం గురించి ప్రతి విద్యార్థి తెలుసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్


**సూర్య కామారెడ్డి బ్యూరో**



భారత రాజ్యాంగం గురించి ప్రతీ విద్యా ర్థి తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. రాజ్యాంగ దినోత్స వం సందర్భంగా జవహర్ నవోదయ విద్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ., నవంబర్ 26న మనం రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. డా. బాబా సాహెబ్ అంబే ద్కర్ రాజ్యాంగ కమిటీలో ఉండి రచించారని తెలిపారు. విద్యార్థి దశ నుండే రాజ్యాంగం గురించిన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అంతకు ముందు విద్యార్థులతో ప్రిన్సిపాల్ ఏం.సత్యవతి ప్రతిజ్ఞ చేయించారు. అనం తరం జవహర్ నవోదయ విద్యాలయం సమగ్ర సర్వే డేటా ఎంట్రీని పరిశీ లించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. డేటా ఎంట్రీ త్వరగా తప్పులు లేకుండా నిర్వహించాలని, అదనంగా లాగిన్స్ తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యాలయంలోని గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్ర మంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా మత్స్య శాఖాధికారి శ్రీపతి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, తహసీల్దార్ భిక్షపతి, ఎంపీడీఓ గంగాధర్, విద్యాలయం విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.





# కేజీబీవీ ఫుడ్ సేఫ్టీ స్పెషల్ డ్రైవ్

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని కేజీబీవీలో ఫుడ్ సేఫ్టీ స్పెషల్ డ్రైవ్ ప్యానెల్ గ్రేడ్ ఇన్‌స్పెక్షన్లో భాగంగా, కీలక అధికారులు సందర్శన చేయడం జరిగింది. మండల విద్యాధికారి పూర్ణ చందర్. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఈశ్వర్ స్పెషల్ ఆఫీసర్ అపర్ణ ఎంపీడీఓ రఘురామ్ ఈ సందర్శనలో విద్యార్థులకు అందుతున్న ఆహార నాణ్యత, హాస్టల్ వసతులు, ఆరోగ్య, భద్రతా ప్రమాణాలు పరిశీలించబడ్డాయి. ఫుడ్ సేఫ్టీపై ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థుల భోజన నాణ్యతలో మెరుగుదల కోసం పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం కేజీబీవీ పాఠశాలలో ఉన్న ఆహార భద్రతా ప్రమాణాలను పెంపొందించడంలో కీలకంగా నిలిచింది వారు తెలిపారు..

# గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి

## కేసు నమోదు చేసిన పోలీసులు

**సూర్య ఆర్మూర్**

ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జైపూర్ గ్రామ చౌరస్తా వద్ద 44 వ నెంబరు జాతీయ రహదారిపై గుర్తు తెలియని వ్యక్తిని వాహనం ఢీకొట్టడంతో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. సుమారు 50 నుండి 60 సంవత్సరాల వయస్సు కలిగిన గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సత్యనారాయణ గౌడ్ తెలిపారు. కాగా మృతదేహాన్ని ఎవరైనా బంధువులు గాని గుర్తు పట్టే వారు ఉన్నట్లయితే పోలీసులను సంప్రదించాలని అన్నారు. సెల్ నెంబర్ 8712 659858 కు సమాచారం అందించాలని సూచించారు.

# విద్యార్థులకు నాణ్యమైన బోధన,భోజనం అందించాలి

## - డిఆర్డిఓ అధికారి సురేందర్

**సూర్య, లింగంపేట్**



విద్యార్థులకు నాణ్యమైన బోధన,భోజనం అందించాలని డిఆర్డిఓ అధికారి సురేందర్ కేజీబీవీ అధికారినికి సూచించారు. ఆయన మంగళవారం లింగంపేట్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్టోర్ గదిని తనిఖీ చేసారు. బాత్రూంలో శుభ్రం చేయాలని కేజీబీవి ప్రిన్సిపాల్ కు తెలిపారు. విద్యార్థుల విశ్రాంతి గది పరిసర ప్రాంతాలను పరిశీలించారు. పాఠశాలలోని ఆహారాన్ని రుచి చూసారు. విద్యార్థులతో ముచ్చటించి పాఠశాల విద్యార్థులకు అధ్యాపకులు నాణ్యమైన విద్య అందిస్తున్నార లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఏదో ఒక పాఠశాలను ప్రతిరోజు పర్యవేక్షించాలని ఎంఈఓను ఆదేశించారు.

# మల్లుపల్లిలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**సూర్య- బిక్కనూర్**



భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని, మంగళవారం మండలంలోని మల్లుపల్లి గ్రామ శివారులో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ బోరెడ్డి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని స్థానికులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గ్రామ శివారులో పెద్ద ఎత్తున మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు